ChimataMusic.com
Patha Patala Parnasala

# కుశలమా.. నీకు కుశలమేనా?

చిత్రం: బలిపీఠం (1975)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: దేవులపల్లి కృష్ణశాస్త్రి

---

పల్లవి:

కుశలమా.. నీకు కుశలమేనా

మనసు నిలుపుకోలేక మరీ మరీ అడిగాను.. అంతే.. అంతే.. అంతే

కుశలమా.. నీకు కుశలమేనా

ఇన్నినాళ్ళు వదలలేక ఏదో ఏదో వ్రాశాను.. అంతే.. అంతే.. అంతే

ChimataMusic.com
Patha Patala Parnasala

కుశలమా..

చరణం 1:

చిన్నతల్లి ఏమంది?

నాన్న ముద్దు కావాలంది..

పాలుగారు చెక్కిలి పైన పాపాయికి ఒకటి..

తేనెలూరు పెదవుల పైన దేవిగారికొకటి

ఒకటేనా..ఆ..ఆఆ.. ఒకటేనా..ఆ..ఆఆ..

హహ్హో.. ఎన్నైనా.. హాయ్.. ఎన్నెన్నో..ఓ..ఓఓ

మనసు నిలుపుకోలేక మరీ మరీ అడిగాను.. అంతే.. అంతే.. అంతే

కుశలమా.. నీకు కుశలమేనా

చరణం 2:

పెరటిలోని పూల పొనుపు..

త్వరత్వరగా రమ్మంది

పొగడనీడ పొదరిల్లు..

దిగులు దిగులుగా ఉంది

ఎన్ని కబురులంపేనో.. ఎన్ని కమ్మలంపేనో

పూలగాలి రెక్కలపైన.. నీలిమబ్బు పాయలపైన

అందేనా..ఆ..ఆఆ.. ఒకటైనా..ఆ..ఆఆ..

అందెనులే.. తొందర తెలిసెనులే

కుశలమా.. నీకు కుశలమేనా

ChimataMusic.com
Patha Patala Parnasala